REGD No. H 18

విడిప్రతి 0-25 పై.

3-6-66 శుక్రవారం

# జమీన్ రైతు

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడు

సంపుటి 38 ] సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి [ సంచిక 22

# కాకినాడ-చీరాల

## ఒకచోట సంజీవరెడ్డిగారికి బ్రహ్మరథం- ఇంకోచోట సంజీవయ్య బలప్రదర్శనం!

### ముఖ్యమంత్రిలో అసంతృప్తి, విరక్తి, ఉదాసీనత

**(మా హైదరాబాదు లేఖ)**

కాకినాడ రాజకీయ మహాసభ సందర్భంలో నీలం సంజీవరెడ్డిగారిని ఈ విలేఖరి కలుసుకున్నప్పుడు బొంబాయి కేంద్ర ఎన్నిక సంఘానికి జరిగిన ఎన్నికలో ఆయనకు లభించిన ఘనవిజయంగూర్చి ప్రస్తావించి, అభినందించినప్పుడు, "అందులో వింతేమున్నది; మీరు ఆశించ లేదా?" అన్నారు.

ఆయన విజయంపై అపనమ్మకంలేదు కాని అన్ని హెచ్చువోట్లతో విజయం పొందు తారని సాధారణంగా ఆశించలేదు. ఆయనే 100 వోట్లు ఆశించానని కాని 118 వచ్చాయని చెప్పారు.

ఏమైతేనేమి ఆంధ్రలో సంజీవరెడ్డి అను



యాయులు తమ నాయకునికి విజయం లభి స్తుందనీ, దానికి తగ్గట్టుగా తమ సంతోష సంబరాలను కాకినాడ రాజకీయ మహా సభలో అత్యుత్సాహంతో, తమ నాయ కుని అనమాన వలుకుబడీ ప్రభావాలనూ ఎదిరి హృదయ భయంకరంగా ప్రదర్శిం చాలనీ అన్నిపేర్పాట్లు ముందుగానే చేసు కున్నారు. మహాసభ ఏర్పాట్లను, కార్య క్రమాలను ఆవిధంగానే జరిపించారు. సంజీవయ్య వర్గమునుంచి తప్పుకున్నప్ప టికీ, ఇంకా పూర్తిగా సంజీవరెడ్డిగారికి దాసోహమననివారుకూడా వారి ముఠాలో చేరిపోయారు. అటు సంజీవయ్య, ఇటు సంజీవరెడ్డి నాయకత్వాలనుకాక మధ్యే మార్గ మవలంబించ దలచుకున్న వి. బి. రాజా ప్రభృతులుకూడా సంజీవరెడ్డిగారికి కాకినాడలో బ్రహ్మరథం బట్టారు. సంజీవ రెడ్డిగారుకూడా స్వయంగా ఎంతోతృప్తిగా వుత్సాహంగా కనిపించారు.


బొంబాయిలో జరిగిన ఎన్నికల ఫలితం వార్తలు రాగానే రాజధానిలో సంజీవయ్య పట్ల పలువురికి చాలా సానుభూతి కలిగింది. ఓటమి తప్పనిసరని తెలుస్తున్నప్పటికీ ముందుగానే వుపసంహరించుకొని ప్రజల్లో, తమ అనుచర వర్గంలోను మొదటినుంచీ వున్న అభిప్రాయాలను ఎందుకు పరి రక్షించుకోలేదు – అనేభావాలు కలిగాయి. సంజీవయ్యగారికి ఇక ఆంధ్రరాజకీయాల్లో చెప్పుకోదగిన పలుకుబడి వుండబోదని, సంజీవయ్య అధ్యాయం పరిసమాప్తి చెందిం దనికూడా భావించారు.

ఈవిషయమై అసలు సంజీవయ్యగారినే ప్రశ్నిస్తే ప్రస్తుతం నేనేమీ చెప్పదలచుకో లేదనీ, సరియైనసమయానికి తగు సమా

—కొరవ 12 వ పేజీలో

---

## శ్రీ దర్శి గురుస్వామి శెట్టి నిర్యాణం



నెల్లూరువైశ్యప్రముఖులు, నెల్లూరు బరాఅండ్ టింబరు మర్చంట్సు అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు శ్రీ దర్శి గురుస్వామిశెట్టి గారు 26-5-66 తేదీ రాత్రి 9-51 గంటలకు స్వగృహంలో స్వర్గస్థులయినారు.

వీరు నెల్లూరులో ఠక్కర్ బాపా పేరుతో నెలకొల్పబడిన యానాది బాలుర హాస్టలుకు భవనాన్ని నిర్మించి యిచ్చిన దాత. కర్నూలుజిల్లా గజ్జలకొండకు హైస్కూలు ప్రసాదించిన విద్యాభిమాని. నెల్లూరు వైశ్యహాస్టలు, తదితర అనేక సంస్థలకు గుప్తదానము లొసర్చిన వుదార హృదయులు.

వారి పుత్రుడు

**శ్రీ డి. రామచంద్రరావు**

వారికి నిత్యకర్మలు చేయుచున్నారు.

గురుస్వామిశెట్టిగారి ఆత్మకు భగవంతుడు శాంతిని ప్రసాదించుగాక!

---

## ముఖ్యమంత్రి పార్టీ విశ్వాసాన్ని కోరుతారా?

రాష్ట్రరాజకీయాల ప్రత్యేక పరిస్థితి దృష్ట్యానూ, తన మంత్రివర్గసహచరులు కొందరు తనకు వ్యతిరేకంగావున్నారనే అభిప్రాయందృష్ట్యాను ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డిగారు ఈ నెలాఖరులో జరుగే శాసనసభ కాంగ్రెస్‌పార్టీలో తన పట్ల విశ్వాసాన్ని ప్రకటించవలసిందిగా కోరవచ్చునని రాజకీయవర్గాలలో ఒక వూహాగానం. శ్వాసనసభ కార్యదర్శి ఖాతాల మార్పుల-చేర్పుల విషయంలో స్వతంత్రంగా వ్యవహరించగలరనేదికూడా ఆ వదంతులలో ఒ భాగం.

కాని ముఖ్యమంత్రి ఇప్పుడు ఆ 'రిస్క్' తీసుకోరని మరికొందరు బల్లగుద్ది వాదిస్తున్నారు. — —

---

# పోటాపోటీలుగా ఐక్యతా ప్రయత్నాలు!

(మా హైదరాబాదు విలేఖరి ఫోన్ వర్తమానం)



"సంజీవరెడ్డి–సంజీవయ్య ఏకంకావాలి"

కాకినాడ-చీరాలలో జరిగిన రాజకీయ బలప్రదర్శనను చూసుకొని మే మాసాంతానికి హైదరాబాద్ చేరుకోగానే ఎప్పుడూ లేనంతగా చిత్రమైన, వాకరకంగా బాహాటమైన ఐక్యతా ప్రయత్నాలతో రాజధాని రాజకీయ వాతావరణం దట్టంగా కనపడింది. ఏమిటీ ఐక్యతా ప్రయత్నాలు? ఏమిటి వీటి స్వరూప స్వభావాలు?

ఏ. సి. గారు యిటీవల ఆదేవనిగా చెప్తున్న సంజీవరెడ్డి – సంజీవయ్యగారల ఐక్యతా ప్రయత్నం వొకటి వుండనేవుంది. ఏ. సి. హైద్రాబాదు వచ్చిన తర్వాత యీ 30-31 తేదుల్లో యీ సంజీవయ్యను

## ఏ. సి. కి హెచ్చరిక?



"బ్రహ్మానందరెడ్డి–సంజీవయ్య సమైక్యంకావాలి"

ఐక్యతాసాధనలో వుభయులకూ వొక 'రాజకీయ లంచ్' యేర్పాటు కోసం ప్రయత్నించి చూశారనీ, ఆ ప్రయత్నానికి సంజీవరెడ్డిగారు కొంత సుముఖతలాంటిది ప్రదర్శించినా సంజీవయ్యగారినుండి అంత సుముఖత వ్యక్తంకాలేదనీ, అందువల్లనే ప్రస్తుతానికి అట్టాంటిదేదీ ఏర్పాటుగాకుండానే విఫలమైందనీ తెలుస్తున్నది.

దీనికి వ్యతిరేకంగా సంజీవయ్య–బ్రహ్మానందరెడ్డిగార్లను కలిపే ఐక్యతా ప్రయత్నమొకటి వి. బి. రాజా, టి. సి. కొండయ్య గారలనుండి జరుగుతున్నట్లు గత కొన్నాళ్లుగా వినబడుతున్నది. అయితే యిది సైతం సఫలమైనదనడానికి వీలులేదు కాని, అంత నిరాశాజనకంగామాత్రం లేదని అర్థమౌతున్నది. ఈ నెలలో ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధీ ఆంధ్రలో పర్యటించే సందర్భంలో ముఖ్యమంత్రితోపాటు సంజీవయ్యగారుకూడా వుండేటట్లు కొన్ని ప్రయత్నాలు సాగుతున్నట్లున్నాయి. ఇందుకు సంజీవయ్యగార్ని వొప్పించడానికి,

—కొరవ 7 వ పేజీలో

---

## శ్రీ వేంకటేశ్వర ట్యుటోరియల్ కాలేజి

ఉస్మాన్‌సాహెబుపేట – నెల్లూరు - 2.

**[TYPE INSTITUTE ATTACHED]**

P. U. C., VII Form, MATRIC, S. S. L. C. లకు, హిందీ పరీక్షలకు ఉత్తమ శిక్షణ యివ్వబడును.

**క్లాసులు 10-6-66 నుంచి ప్రారంభం.**

1, 2 ఫారములు చదువుకొన్నవారినైనను 2 సం॥ ములలో మెట్రిక్ పరీక్షకు పంపి పాస్ అగునట్లు చేయుచున్నాము. ప్రయివేటుగా S. S. L. C. కి పోవు బాలికలకు ఉత్తమ శిక్షణ యివ్వబడును.

**MERITS of the COLLEGE**

(1) అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులద్వారా ఉత్తమ శిక్షణ (2) ప్రిన్సిపాల్ గారు 24 గంటలు కాలేజీలోనే యుండి రాత్రులు విద్యార్థులచే చదివించుట (3) అర్హులైనవారికి ఫీజు తగ్గింపు (4) ఇంగ్లీషు - లెక్కలు - సైన్సులకు యెక్కువ ప్రాముఖ్యత (5) సైన్సు - ప్రాక్టికల్సు చూసి నేర్చుకొనుటకు వసతి (6) మంచి హాస్టలు - తక్కువ ఫీజు (7) బాలికలకు ప్రత్యేక సౌకర్యములు (8) వ్యక్తిగతమైన శ్రద్ధ (9) మంచి క్రమశిక్షణ.

పూర్తి వివరములకు:-

**కె. వెంకటరమణయ్య, B. A. B. Ed. ప్రిన్సిపాల్.**



శ్రీ యర్రంరెడ్డి వెంకటకృష్ణారెడ్డి— సౌభాగ్యవతి చంద్రసేన

# పెండ్లిండ్లు

## కె. పి. రెడ్డి — రాజేశ్వరి

వ్యవసాయ పండితులైన భూస్వామి; సౌమ్య, సరళ, గంభీరస్వభావిశ్రీ కాకటి కోదండరామరెడ్డిగారు—తనవి ద్వితీయపుత్రుడు, ఎం. ఎ. పట్టభద్రుడు, ఆంగ్ల వేదభాషా సాంప్రదాయిక అత్యధునాతన నాగరీకు లైన యువకుడు శ్రీ కె. పి. రెడ్డికి; శ్రీ జక్కా కమలాకరరెడ్డిగారి కుమార్తె, అనగా తన సోదరుడు స్వర్గీయ వెంకురెడ్డి గారి దౌహిత్రి సౌభాగ్యవతి రాజేశ్వరిని యిద్ది 29 తేది శ్రీ కస్తూరిదేవి విద్యాల యంలో పరిణయమహోత్సవం జరిపారు.

పెండ్లి కొడుకు అహూతులతోపాటే రావడం; వివాహతంతు రెండు నిమిషా లలో పూర్తిగావడం; వచ్చిన ఆహూతులు చివరివరకు కుర్చీలు వదలకుండాకూర్చొని, కళ్యాణాన్ని రెప్పవాల్చకుండా చూడడం పేర్కొనదగిన విశేషాలు. శ్రీ కమలాకర రెడ్డి 30 తేది, శ్రీ కోదండరామరెడ్డి 1 తేది ప్రత్యేకప్రత్యేకంగా విందులుచేశారు. శ్రీ బెజవాడ గోపాలరెడ్డి ప్రభృతులు వివా హానికి—విందులకు హాజరైనారు.

## వెంకటకృష్ణారెడ్డి — చంద్రసేన

గూడూరు పుర ప్రముఖుడు, మైకా వ్యాపారియుడు శ్రీ యర్రంరెడ్డి బాల కృష్ణారెడ్డిగారి తనయుడు ఆయుష్మంతుడు వెంకటకృష్ణారెడ్డికి;మనుబోలు పంచాయితీ సమితి అధ్యక్షుడు శ్రీ కోళ్లపూడి సుబ్బారెడ్డి గారి తనయ సౌభాగ్యవతి చంద్రసేనకు నాయుడుపేట శ్రీ వెంకటేశ్వర టాకీసులో వివాహం వైభవోపేతంగా జరిగింది. మైకా ప్రముఖులు, ఇతర పెద్దలు పెక్కుమంది హాజరై, వధూవరులను ఆశీర్వదించారు.

## అంతర్రాష్ట్ర పెళ్లి

అంతర్రాష్ట్రవియ్యం— తెలుగు, మరా ఠీల వివాహం— అంటే కేవలం ప్రేమవివా హమే కానక్కర్లేదుగదా! మానవుడు క్రమంగా విశ్వపౌరుడవుతున్న యీ అధు నికయుగంలో అంతర్రాష్ట్ర ప్రేమవివా హాలుకూడా సంప్రదాయపక్కిలోనే జరుగు తుండడంలో ఆశ్చర్యమేముంది. కావలి విశ్వోదయులు శ్రీ వై. వి. దలపతిరావు గారి సోదరుడు, ఇటీవలదాక మహా రాష్ట్రంలో చాందాకాలేజిలో లెక్చరర్‌గా పనిచేసి గత సంవత్సరంనుండి వాకాడు విద్యానగర్ కళాశాలలో ఆంగ్లోపన్యాస కులుగావుంటున్న శ్రీ వై. కృష్ణమూర్తికి మహారాష్ట్రంలోని నాందేడ్ నివాసిఅయిన సౌభాగ్యవతి ఆషాకు మొన్న 25 తేదిన తిరుచానూరులో నశాస్త్రీయంగా వివాహం జరిగింది.

## రాఘవేంద్రరావ్— సుగుణాబాయ్

సాహిత్యాభిమాని, మదనమోహన మాళవీయ సాహిత్యమండలి స్థాపక నిర్వా హకులలో ఒకరు, యూత్ కాంగ్రెస్ పత్రిక సహాయ సంపాదకుడు, చురుకైన యువ కుడు శ్రీ పి.వి. రాఘవేంద్రరావు బి.ఏ.కు; సౌభాగ్యవతి సుగుణాబాయ్‌కి 1 తేది మద్రాసులో పరిణయం జరిగింది.

## థర్మల్ స్టేషన్ పెళ్లిళ్లు

నెల్లూరు థర్మల్‌స్టేషన్ జూనియర్ ఇంజనీరు శ్రీ కె వెంకటరావుకు, బి. ఏ. విద్యార్థిని సౌభాగ్యవతి లక్ష్మీకాంతంకు గుంటూరులోను—

సూపర్‌వైజర్ శ్రీ కె. చంద్రశేఖ రయ్యకు, కుమారి సుశీలకు భద్రావతి లోను వివాహాలు జరిగాయి.

థర్మల్‌స్టేషన్‌లోని ఇంజనీర్లలో అధిక భాగం అవివాహితులుగా వున్నట్లున్నారు. అందుకే వరుసగా ఒకటి వెంబడి ఒకటిగా పరిణయాలు జరుగుతున్నాయి.

# ఐక్యతాప్రయత్నం

(మెుదటి పేజీకొరవ)

ఈ సంజ్ఞలు ప్రధానికి నివేదింపబడేటట్లు చూడడానికి కొందయ్య ప్రభృతులు ఢిల్లీ వెళ్తున్నారనికూడా తెలుస్తున్నది. ఈ విష యమై ముఖ్యమంత్రిగారి అనుయాయులు కొందరు హుషారుగా వున్నట్లున్నా బ్రహ్మా నందరెడ్డిగారుమాత్రం యేమాత్రం బయట పడకుండా మౌనగంభీరతలను ప్రదర్శిస్తు న్నారు. అయితే రాజకీయపరిశీలకులకు వొకటిమాత్రం అర్థమవుతున్నది — సంజీవ రెడ్డిగారు దేశస్థాయిలో ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీకి క్రమంగా వ్యతిరేకులై కాస్త దూరమవుతూ వుండడం, రాష్ట్రస్థాయిలో ఎ సి. ప్రభృతులతో సయ్యాటలాడు తుండడంవంటి విషయాలు ముఖ్యమంత్రి గారికి కొంతవరకు ఆందోళనను కల్గిస్తు న్నాయని అంటున్నారు.

ఈ ఐక్యతా ప్రయత్నాలు యిట్లా వాటి పాటికవి కొనసాగుతూవుంటే వొక అల్టిమే యుల వార్తవొకటి వినబడుతున్నది-ముఖ్య మంత్రిబ్రహ్మానందరెడ్డిగారు ఎ. సి. కి వొక 'వార్నింగ్' లాంటిది, లేదా 'అల్టిమేటం' వంటిది యిద్చారని, ''నీ వ్యతిరేకోద్యమ ప్రవర్తనను మానుకోకుండావుంటే మంత్రి వర్గంనుండి వైదొలగివల్సి వుంటుందని'' ఏ. సి. కి ముఖ్యమంత్రి స్పష్టంచేశారని కొందరంటున్నారు. ఏమైనా యీ నెలా ఖరువాటికిగాని యివన్నీ వొక కొలిక్కి రావేమో.

## కడప సబ్ జడ్జి కోర్టులో

ఇ. పి. నెం. 1/65 అస్సలు నెం. 23/61

యలవలి వెంకటసుబ్బయ్య — వాది.

కె. మురికి కృష్ణమూర్తి — 3-ప్రతివాది.

ఈ నెంబరు ప్రతివాదుల బాకాకు స్థావరాస్తిని జప్తుచేయించి యేలనమునకు తెప్పించుచున్నారు. నీకు ఏమైనా ఆక్షే పణ వున్నయెడల నీవు 30-6-66 తేదిన పైకోర్టుకు హాజరై తెలుపుకోవలెను. లేని యెడల ఎక్సుపార్టీగా తీర్మానించబడును.

—ఎ. సత్యాజీరావు, వాదిఅడ్వొకేటు.

## వేలం ప్రకటన

కావలి సబుకోర్టు O. S. 80 of 62 దావా 'A' షెడ్యూలు దాఖలా కోవూరు తాలూకా, అన్నారెడ్డిపాలెం - పంచేడు గ్రామములలోని శ్రీ రామయోగి మఠం భూములున్నూ - కొట్టున్నూ 1376 ఫసలీకి మాత్రం 12-6-1966 తేది మధ్యాహ్నం 2 గంటలకు కావలిలో మా ఆఫీసువద్ద యేలం జరిపి యెక్కువ పాటదారులకు కవులు యివ్వబడును. పాటతెగినవెంటనే యెక్కువ పాటదారుడు పూర్తి పాటమొత్త మును రిసీవరుగారికి చెల్లించి కవులు పొంద వలెను. యేలం వివరములు - షరత్తులు మామూలే.

—శ్రీరామగిరి రామమూర్తి.

రిసీవరు O.S. 80/62 సబుకోర్టు - కావలి.

## బాడుగకుగాని - అమ్మక మునకుగాని యిల్లు

***

స్థలము 60 అంకణములు,

కట్టుబడి 45 అంకణములు.

వివరములకు:-

ఘంటసాల సీతారామయ్య,

మంజూష్టాటీలు యెదుట,

16/33, పొన్నంగడ్డవారివీధి,

నెల్లూరు

## SREE BALA GURUKUL

CHILDREN'S ENGLISH MEDIUM SCHOOL.

** శ్రీ బాల గురుకుల్ **

బాల బాలికల ఇంగ్లీషు మీడియం విద్యాలయము,

సాలెవీధి - స్టోన్‌హవున్‌పేట - నెల్లూరు

(నారసింహ ట్యుటోరియల్ కాలేజి ఎదురుగానున్న 275/1 బిల్డింగులో)

5-6-66 ఆదివారం ఉదయం 9-30 గంటలకు

ప్రారంభింపబడును.

(1) ఈ విద్యాలయమునందు 5 సంవత్సరముల నుండి 11 సంవత్సరముల వరకు వయస్సుగల బాల బాలికలు చేర్చుకోబడుదురు.

(2) విద్యార్థులకు గురుకులపద్ధతిపై ఇంగ్లీషు మీడియములో లెక్కలు మొదలగు అన్ని సబ్జక్టులలో కిండరుగార్డన్ క్లాసు మొదలు 5-వ స్టాండర్డు వరకు బోధింపబడును.

(3) తెలుగుభాష అమరముతో సహా నేర్పబడును.

(4) సమర్థులగు గురువులచే పసిబిడ్డల శక్త్యము ననుసరించి ప్రత్యేక బోధన యియ్యబడును.

(5) ముఖ్యగమనిక:-

మంచి హాస్టలు - వైద్య - భోజనవసతులతో 5 సం॥ల బిడ్డలనుండి 11 సం॥ల బిడ్డలవరకు వారి ప్రత్యేక రక్షణ, పోషణకు, వసతులు కలవు. మీ బిడ్డల ప్రత్యేక విద్యాభివృద్ధికై స్థాపింపబడిన మా ఇంగ్లీషు మీడియం బాల గురుకుల్ విద్యాలయమునందు మీ బిడ్డలను చేర్చి మమ్ములను ప్రోత్సహింతురని ప్రార్థించుచున్నారము.

మా ఆఫీసునందు వివరములను తెలుసుకొని, మీ బిడ్డలను చేర్చుటకు త్వరపడుడు — ఆఫీసు అడ్మిషను వేళలు:-

ఉదయము : 8-00 గం॥ నుండి 11-00 గం॥ వరకు

సాయంత్రం : 3-30 గం॥ నుండి 5-30 గం॥ వరకు

—యస్. ప్రసూనమ్మ - మేనేజరు.

# నెల్లూరు శ్రీనివాస్‌లో నేడే చూడండి!



## హైదరాబాదు లేఖ

(మొదటి పేజీ తరువాయి)

దానం అన్నివర్గాలకుయిస్తానని హైదరాబాదులో మంగళవారంనాడు విలేఖరుల గోష్ఠిలో చెప్పారు.

కాకినాడసభలు ముగిసిన రెండవ రోజునే సంజీవయ్య అనుచరవర్గం చీరాలలో కాంగ్రెసుఅధ్యక్షుడు కామరాజ్‌గారికి బ్రహ్మాండమైన సన్మానాన్ని ఏర్పాటు చేశారు. కాకినాడలోవలెనే పెద్ద ఊరేగింపులో కామరాజ్‌గారిని చీరాల వట్టణ వీధుల్లోత్రిప్పారు. స్థానిక హైస్కూలు ఆవరణలోజరిగిన బహిరంగసభకు వచ్చిన ప్రజలసంఖ్య కాకినాడసభకు వచ్చినవారి కంటే ఏమాత్రంతీసిపోదు. ఇంకా హెచ్చుగానే వుండవచ్చును. సంజీవయ్యగారివర్గానికిచెందిన శాసనసభ్యులు తదితర్లు అన్ని ప్రాంతాలనుంచి (వారిసంఖ్య ఎంతైనప్పటికీ) వచ్చారు. మధ్యాహ్నం జరిగిన కాంగ్రెసు కార్యకర్తల సమావేశంలో మంతెన వెంకట్రాజుగారు కామరాజ్ గారి సమక్షంలో ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసులో కరుడుగట్టుకొనిపోతున్న ఏకనాయకత్వ పెత్తనాన్ని, అప్రజాస్వామికవ్యవస్థను, ముఖ్యముగా తిమ్మారెడ్డిగారి సోషలిస్టువ్యతిరేక భావాలను విమర్శించ ప్రారంభించేసరికి కామరాజ్‌గారు కల్పించుకొని "వెంకట్రాజుగారు చెబుతున్న విషయాలనన్నింటిని పరిశీలించవలసిందే, పరిశీలిస్తాము"నిచెప్పి, కాంగ్రెస్‌కార్యకర్తలకర్తవ్యంగురించి ప్రస్తావించి తమ ప్రసంగాన్ని పూర్తిచేశారు.

తరువాత బహిరంగసభలో దానికధ్యక్షత వహించిన కొత్త రఘురామయ్యగారు ఆంధ్ర కాంగ్రెస్ అధికార దాహంగూర్చి, ముఠాతత్వం గురించి ప్రస్తావించినప్పుడు కూడా కామరాజ్‌గారు ఆ విషయమై ఏమీ వ్యాఖ్యానించలేదు.

రఘురామయ్యగారు సంజీవరెడ్డిగారి వర్గం ముఠాతత్వానికి విసిగి పి.సి. సుబ్బారెడ్డిగారు ఇప్పుడు సంజీవయ్యగారితోకలిసి పనిచేయడానికి వచ్చేశారని వేదికపైగల సుబ్బారెడ్డిగారిని చూపుతూ చెప్పారు. సుబ్బారెడ్డిగారు మాత్రం తమ ప్రసంగంలో రఘురామయ్యగారు చెప్పింది కాదనలేదు కాని సంజీవయ్య సంజీవరెడ్డి ఉభయులు ఐక్యమై ఆంధ్రరాష్ట్ర శ్రేయస్సుకు దోహదం చేయాలని తమ అభిలాష అని, అలా చేయుమని వారిద్దరికీ విజ్ఞప్తి చేస్తున్నానని అన్నారు. ఆ తరువాత హైదరాబాదులో విలేఖరులతో మాట్లాడుతూకూడా తమ ఉద్దేశ్యం వీరిద్దరూఏకంకావడమేనన్నారు. సంజీవయ్యగారుసివిషయమై ప్రశ్నిస్తే, వారు చెప్పింది బాగానేవుంది; ఆలోచించదగినదే నని ఒప్పుకున్నారు, ఐతే సంజీవరెడ్డిగారిని కలుసుకునే కార్యక్రమమేదీ తమకు లేదన్నారు. పి. సి. గారు తమ ఐక్యతా ఉద్యమాన్ని ప్రారంభించడానికి పూర్వం వీరిద్దరి అభిప్రాయాన్ని అనుమతిని తీసుకున్నట్లు లేదు. "కలిసి వుండండి" అనిచెప్పడానికి అనుమతి తీసుకోవాలాఏమి అని 'పి. సి.' అన్నారు.

కాకినాడనుండి తిరిగివచ్చిన సంజీవరెడ్డిగారు రాష్ట్రరాజధానిలో బ్రహ్మానందరెడ్డి మంత్రివర్గంలో కలిగిన విభేదాలను తొలగించడానికి పూనుకున్నారు. పూర్వం రాజకీయ బ్రేక్‌ఫాస్ట్, లంచ్ మాత్రమే జరిగాయి. మంగళవారంనాడు రాజకీయ డిన్నరుకూడా జరిగింది. దీనిఫలితమువ్వారే బయటపడేట్టులేదు. ముఖ్యమంత్రి బ్రహ్మానందరెడ్డిగారు అసమాన్యమైన మౌనభావాన్ని అవలంబిస్తున్నారు. "ఏమో ప్రకర్ రాజకీయాల విషయమై నేనేమీ ఆలోచించడంలేదు" అన్నారు. ఇందులో అసంతృప్తి, విరక్తి, ఔదాసీన్యం అన్నీ సమ్మిళితంగావున్నాయని వేరేచెప్పనక్కరలేదు. ఐతే మనసులోని భావాన్ని బైటికి కనపడకపోగా అందుకు పూర్తిగా విరుద్ధమైన భావాన్ని ఎదుటమనిషిలో కలిగించగల సమర్థులు బ్రహ్మానందరెడ్డిగారు. అనాతీమధ్య రాష్ట్ర రాజకీయాల్లోకలుగుతున్న పరిణామాలు, సంఘటనలు,సంజీవరెడ్డిగారి దోరణ, బ్రహ్మానందరెడ్డిగారికంతగా రుచించడం లేదనడానికి తగిన ఆధారాలు లేకపోలేదు.

. . .

కాకినాడమహాసభమకాంగ్రెస్‌రాజకీయ మహాసభ అనడంకంటే పంచాయతీ రాజ్య మహాసభ అంటే సముచితంగా వుంటుంది. కాంగ్రెస్ పేరుతో జరిగిన మహాసభకు ముందురోజున రాష్ట్ర పంచాయతీ రాజ్య మహాసభ జరిగినమాట నిజమే. ఆ తర్వాత జరిగిన తతంగంకూడా దానికి సంబంధించినదే అంటే ఆశ్చర్యపడనక్కరలేదు.

పంచాయతీరాజ్య మహాసభను రాష్ట్ర పంచాయతీ చేంబరు తరఫున పంచాయతీ రాజ్య శాఖోద్యోగులు ఏర్పాటు చేశారు. ఇందుకు విశాలమైన పందిరిని, ఈ పందిరి కూడా ఆంధ్రదేశంలో తరతరాలుగా అలవాటున్న తాటాకులదికాదు; హైదరాబాదు నుంచి షామియానాలను అద్దెకు తెప్పించారు-దాని అలంకరణను, బహిరంగ సభకు సుందరమైన వున్నతమైన వేదికను, ఆహ్వానసంఘ కార్యశాలను, అంతే వచ్చిన అతిథులకు స్వాగతమివ్వడం, వారి నివాసాది సౌకర్యాలు, భోజనాది అవసరాలను చూడడం, అందివ్వడం, చివరికి భోజనశాలను నిర్వహించడం, వడ్డించడం మొదలైన ఏర్పాట్లన్నీ, కాంగ్రెస్ వలంటీర్లు చేయవలసిన పనులన్నీ చివరికి ఈ.బి. నరోలా నృత్య ప్రదర్శనం మొదలైన వినోద కార్యక్రమాన్నికూడా అంతా పంచాయతీరాజ్య వుద్యోగులు, అధికార్లతోసహా నిర్వర్తించారు. లౌడ్ స్పీకర్లను రాష్ట్రసమాచార శాఖ సప్లయిచేయడమేకాక నిర్వహించింది.

ఒకప్పుడు కాంగ్రెస్ కార్యకర్తలను, సత్యాగ్రహులను బ్రిటిష్ పోలీసులతో కలిసి కొట్టిచ్చి, తన్నించిన తునిబుల్లి బాబుగారి అధ్యక్షతను, సంజీవరెడ్డిగారి అనుయాయిత్వమే యోగ్యతగా చలామణి అవుతున్న ఎం. వి. యస్. సుబ్బరాజుగారి కార్యదర్శిత్వం క్రిందనువున్న రాజకీయ మహాసభ ఆహ్వానసంఘం చేసినదల్లా మహాసభకు విచ్చేసిన ప్రత్యేకాతిథులకు, నాయకులకు భోజనాది సౌకర్యాలు ఏర్పాటు చేయడమే. అది వారు చాలా సంతృప్తికరంగా చేశారని చెప్పవచ్చును. ప్రభుత్వ కార్లను జీపుకార్లను విరివిగా వుపయోగించారు. కనీసం పెట్రోలు ఖర్చుకూడా ఆహ్వానసంఘం పెట్టుకోలేదు.

మరికొన్నాళ్లపోతే సోవియట్ యూనియన్‌లో మాదిరి మనదేశంలోకూడా ప్రభుత్వానికి పార్టీకి తేడాలేకుండా పోవచ్చు.

— —

## కాకినాడ మహాసభలు

(5-వ పేజీతరువాయి)

లని ఏదో పాకసభలో కొరబడి మాట్లాడమని శ్రీ బొమ్మా శేషురెడ్డిగార్ని శ్రీ ఆనం సంజీవరెడ్డి పురమాయించారటగాని ఎందువల్లనో ఆయనకూడా మాట్లాడే అవకాశాన్ని తీసుకోలేదు. ఎలాగైతేనేం అసంతృప్తియులు విప్లవంవర్గంవారిమీద ఆరోపణలు చేయడానికి కాకినాడ వేదికను పొత్తిగా వుపయోగించుకున్నట్లులేదు. విప్లవవర్గంవారు మాత్రం తామనుకొన్నదేదో మాట్లాడివేయగలిగారు. అయితే పోతేది. రెండు వర్గాలవారు వేరువేరుగా, ప్రయివేటుగా నాయకులను కల్సుకొని నెల్లూరుజిల్లా కాంగ్రెస్ అధ్యక్షతను గురించి చర్చించడం, నివేదించడం మాత్రం జరిగినట్టుంది. అగ్రనాయకుల అభిప్రాయమేమిటో అంత సులభంగా తెలుస్తుందా?

సంజీవరెడ్డిగారు మళ్లీ 10 సంవత్సరాలపాటు పదవుల్లో వున్నవారు రిటైరయి కాంగ్రెసుకు సేవచేయాలనే నినాదాన్ని వినిపించారు. ఊరికే చెప్పేదానికన్నా సంజీవరెడ్డిగారే ముందావనిచేసి చూపకూడదా అనిపించింది.

ఆఖరుమాట- ఒకరోజు సాయంత్రం నెల్లూరు విప్లవవర్గంవారు, మంత్రులు బి. వి. రాఘవులు, తెంచురామానాయుడుగారల సమేతులై 'కాకినాడ' అనే స్టీమ్ బోటులో సముద్రంమీద షికారువెళ్ళి ఎండతాపం పోగొట్టుకున్నట్లున్నారు.

— —


*** జూన్ 10 తేది విడుదల ***

కులంతో మతంతో
అందంతో అంతస్తుతో
ప్రమేయంలేనిది ప్రేమ
ప్రేమకుప్రతిఫలం ప్రేమే
ప్రేమకుఆలంబనం ప్రేమే
రెండునిండుగుండెల
అనుబంధానికి
అందమైన నిర్వచనమే
'చిలకా గోరింకా'

ఆత్మా ఆర్ట్స్
చిలకా గోరింకా
సంగీతం రాజేశ్వరరావు
నవయుగ
నిర్మాత దర్శకుడు
ప్రత్యగాత్మ

